

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

25 జనవరి 2026 పేజీలు : 08


# ప్రజాసేవలో.. అన్నకు తోడుగా..





ఎడమకాలి నొప్పితో బాధపడుతూ అన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చికిత్స కోసం కేరళలో ఉండగా.. ఈ కార్యాన్ని తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తన భుజాలపై వేసుకున్ని విజయవంతంగా ప్రజలే అతిధులుగా 240 చోట్ల స్థానిక టీడీపీ నేతలతో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి విజయవంతంగా పూర్తి చేశారు. తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బాటలో.. రామలక్ష్మణులా దూసుకెళ్తున్నారు.

అన్న అడుగుజాడల్లో.. తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

- అన్న ఒకేసారి 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. రూ.27 కోట్లతో పనులు 60 రోజుల్లో పూర్తి
- తమ్ముడు.. రూ.27 కోట్లతో 240 కొత్త అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అభివృద్ధి - సంక్షేమం - పారదర్శక పాలన.. వారిరువురి ఆశయం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

గత ఏడాది మే 15వ తేదీన నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 60 రోజుల్లో పూర్తి చేసిన 339 అభివృద్ధి పనులను ప్రజలచే ఒకేరోజు ప్రారంభోత్సవం చేశారు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. అన్నను స్ఫూర్తిగా తీసుకున్న తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఇవాళ అదే ప్రజలచే నియోజకవర్గంలో ఒకేసారి 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయించారు. మొత్తం రూ. 27 కోట్లతో ఈ పనులు 60 రోజుల్లో పూర్తి కానున్నాయి. 33వ డివిజన్ తాతయ్య బడి వద్ద జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇంఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నగర పాలక సంస్థ కమిషనర్ నందన్ ఇతర అధికారులు, నేతలు పాల్గొన్నారు. నెల్లూరు రూరల్‌ను ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా 'కోటంరెడ్డి బ్రదర్స్' అభివృద్ధి కార్యక్రమం చేశారు.

**నాయకత్వం అంటే ఇదే !**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టి, పాలనా సామర్థ్యం ఫలితంగానే నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో వేగంగా నెల్లూరు రూరల్ అభివృద్ధి ముందుకెళ్తోంది

**నెల్లూరు రూరల్ అభివృద్ధి గణాంకాలు..**

కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హయాంలో.. 339 అభివృద్ధి పనులు,

-మిగతా 2లో




### అభివృద్ధి పనుల్లో..

# రాజీ పడొద్దు

- అధికారులకు మంత్రి నారాయణ దిశా నిర్దేశం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడొద్దని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ముందుకు సాగాలని సూచించారు. నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం శాఖల వారీగా అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. దొంతాలి డంపింగ్ యార్డులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న అటవీశాఖ అడ్డంకులపై డీఎఫ్ఓతో చర్చించారు. సత్వరం పరిష్కరించి ఆటంకాలు తొలగించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ళ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. జూన్ నాటికి పనులు పూర్తిచేసి అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇళ్ళు అందజేయాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌లో వస్తున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ,

-మిగతా 2లో





### గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు

# రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పీ

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**


సోమవారం జగనన్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించనున్న కవాతు కార్యక్రమానికి సంబంధించి జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతున్న రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కవాతును పరిశీలించి, పరడ్ క్రమబద్ధంగా, శ్రద్ధతో సాగుతుందని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో గణతంత్ర దినోత్సవ రోజున మరింత ఉత్సాహం కమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా జెండా వందనం కార్యక్రమానికి విచ్చేసే ముఖ్య అతిథి, ఇతర అతిధులకు గౌరవ వందనం సమర్పించే విషయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణతంత్ర వేడుకల సమయంలో

-మిగతా 2లో

# మన్నెమాల సుకుమార్‌రెడ్డితో

### కావలితీరం యువ కెరటాలు

# ఆత్మీయ కలయిక



**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి అసెంబ్లీ నియోజకవర్గంలోని మత్స్యకార గ్రామాల్లో సీనియర్ నాయకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి పట్ల ప్రజలు ప్రత్యేక అభిమానం కలిగి ఉంటారు. ఆ గ్రామాలను సందర్శిస్తూ.. మత్స్యకార కుటుంబాలను కలుస్తూ.. వారి యోగక్షేమాలు చర్చించి ఊరట కల్పిం చడం మన్నెమాల సుకుమార్‌రెడ్డి అనుసరించే విలక్షణ శైలి. అలాగే మత్స్యకారులు కావలి పట్టణానికి వచ్చినప్పుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి ఇంట్లో అందుబాటులో ఉంటే కలవడం ఆనవాయితీ. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ రాముడుపాలెం పల్లెపాలెం గ్రామానికి చెందిన యువకుల బృందం కావలిలో మన్నెమాల సుకుమార్‌రెడ్డిని ఆత్మీయంగా కలిశారు.

# అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి ఇంటా సంతోషం

- సోమరాజుపల్లిలో రూ.78 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,
- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభం
- సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన
- ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయల పనులు
- త్వరలో కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ నేత్ర సేవలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం ఇందుకూరుపేట మండలం సోమరాజుపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్, అలాగే 78 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో వారు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న విపిఆర్ దంపతులకు టిడిపి నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్‌ను, స్వచ్ఛ సర్వేక్షన్ మొబైల్ వ్యాన్‌ను, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికేనన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో సంతోషం కనిపిస్తోం దని చెప్పారు. జిల్లాలో 190 వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, అన్ని ప్లాంట్ల నిర్వహణ కూడా విపిఆర్ ఫౌండేషన్ చూస్తోందన్నారు. అన్ని వాటర్ ప్లాంట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో 25 వాటర్ ప్లాంట్‌లు పెట్టామని, అవసరమైన ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల విపిఆర్ నేత్రను ప్రారంభించి గ్రామీణులకు కంటి పరీక్షలు చేస్తున్నామన్నారు. త్వరలోనే కోవూరులో కూడా ఈ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి గ్రామానికి విపిఆర్ నేత్ర బస్సు వస్తుందని, ప్రజలు సద్వినియోగం చేయించుకో వాలన్నారు. ఉదయగిరిలో నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 17 వేల మందికి కంటి పరీక్షలు చేశామని, 9 వేల మందికి అద్దాలు అందించామన్నారు. నడవలేని ఎంతో మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిల్స్ అందించామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. సోమరాజుపల్లి గ్రామస్తుల కోసం ఏదైనా చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఈరోజు 32 లక్షలతో పంచాయతీ భవనం, రూ.32 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన చేస్తున్నారని వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ప్రజలకు ఏం అవసరమో అవి అందజేస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం, మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేస్తున్నారన్నారు. రైతుల ఇబ్బందులు తొలగించేలా ల్యాండ్ యాక్ట్‌ను రద్దు చేశారన్నారు. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 20 వేలు, మత్స్యకారసేవలో పథకం కింద మత్స్యకారులకు 20 వేలు అందించారన్నారు. ట్రూ డౌన్ పేరుతో ప్రభుత్వం విద్యుత్ యూనిట్‌పై 13 పైసలు తగ్గించిందని పేర్కొన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమన్నారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రంలో విద్యాశాఖ అభివృద్ధి చెందుతోందన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, మీవీజు డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి చంద్రబాబు రెడ్డి పాల్గొన్నారు.

# ఐకమత్యంగా ఉండండి

- బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధిలో భాగస్వాములు కండి
- రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ స్ఫూర్తిగా పనిచేద్దాం
- ఎమ్మెల్యే మనుషులమని చెప్పుకుంటూ అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు
- ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భారీ పరిశ్రమలు రాబోతున్నాయి
- స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తాను
- టిడిపి నాయకుల సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉంటూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన బుచ్చి పట్టణ సమన్వయ సమావేశంలో టిడిపి నాయకులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నాయకుల మధ్య ఏదైనా భేదాభిప్రాయాలు వుంటే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసేవారికి తన పూర్తి మద్దతు ఉంటుందని, అయితే తన పేరును దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడితే మాత్రం కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఏదైనా సమస్య వుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇఫ్కో కిసాన్ సెజ్ భారీ పరిశ్రమలు రాబోతున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రకటించారు. వీటి ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇచ్చి ఇఫ్కోలో స్థాపించే పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆమె వెల్లడించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో పరిశ్రమల స్థాపనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దృష్టికి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్‌లను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు పరిచేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ నిధులు అందుబాటులో లేని సందర్భాలలో ఎంపీ లార్డ్స్, విపిఆర్ ఫౌండేషన్, సిఎస్ఆర్ నిధుల ద్వారా తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆమెకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్‌లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ల నస్రీన్ ఖాన్, జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో అన్నకి తోడుగా..

*(మొదటి పేజీ తరువాయి)*

రూ.41 కోట్ల వ్యయం, కేవలం 60 రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారు. ఇంకో కీలక ముందడుగు వేసి.. రూ.27 కోట్ల వ్యయంతో 240 కొత్త అభివృద్ధి పనులకు శంకుస్థాపన అభివృద్ధికి అంకితమైన నాయకత్వం.

**అన్న అడుగుజాడల్లో నడుస్తూ..**

రూరల్ పరిపాలనను సమర్థంగా నిర్వహిస్తున్న కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజాసేవలో అన్నకి తోడుగా నిలుస్తూ రామలక్ష్మణుల తర్వాత 'కోటంరెడ్డి బ్రదర్స్' అనేస్థాయికి చేరుకున్నారని స్థానిక ప్రజలు ప్రశంసించారు. ప్రజల కోసం పాలన – అభివృద్ధే లక్ష్యం.. ప్రజా అవసరాలను గుర్తించి, వేగంగా పనులు పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం తీర్చిదిద్దడమే ధ్యేయంగా 'కోటంరెడ్డి బ్రదర్స్' వారిరువురి ఆశయం. అభివృద్ధి కార్యక్రమాలలో నెల్లూరు రూరల్ రోల్ మోడల్ శ్రీధర్ అన్న చెప్పిన ప్రతి కార్యక్రమాన్ని భుజాన మోస్తూ నడిపిస్తున్న వ్యక్తి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అని పలువురు తమ అభిప్రాయం వ్యక్తపరిచారు.

## అభివృద్ధి పనుల్లో రాజీ పడొద్దు



*(మొదటి పేజీ తరువాయి)*

సివిల్ సప్లైస్, మైనింగ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో కీలక అంశాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు. సమీక్షలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజితా వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ అనూషా, కమీషనర్ నందన్, డీఎఫ్ఓ మహబూబ్ బాషా, టిడ్కో ఈఈ మహేష్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ నాయక్, మైనింగ్ డీడీ శ్రీనివాసరావు, సివిల్ సప్లైస్ ఏఎస్ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పీ

*(మొదటి పేజీ తరువాయి)*



భద్రత అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరిని డిఎఫ్ఎండి ద్వారా తనిఖీ చేసిన అనంతరమే కార్యక్రమ ప్రాంగణంలోకి అనుమతించాలని, పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుతో భద్రతాపరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జెండా వందన కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు సరైన సదుపాయాలు కల్పించాలన్నారు. కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ విస్క్రమణ మార్గాలు, తాగునీరు తదితర సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు మరియు ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. గణతంత్ర వేడుకల ప్రారంభ కార్యక్రమం నుండి ముగింపు వరకు జరిగే అన్ని అంశాలను ఎస్పీ సమగ్రంగా పరిశీలించి అవసరమైన మార్పులు, మెరుగుదలలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చివరగా గణతంత్ర దినోత్సవ వేడుకలు గౌరవప్రదంగా, భద్రతతో, సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, నెల్లూరు టౌన్ ఏఎస్పి దీక్ష, డిఎస్పి ఏఆర్ చంద్రమోహన్, రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, ఆర్ఐ అడ్మిన్ హరిబాబు, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, ఎస్బి 1 సీఐ వెంకటేశ్వరరావు, ఎస్బి 2 సీఐ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ బలరామ 13వ రథయాత్ర

## జనవరి 31వ తేదీ కలెక్టర్ ఆఫీస్ సెంటర్ నుండి ప్రారంభం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇస్కాన్ (ఐఎస్‌కెఓఎన్) నెల్లూరు వారి ఆధ్వర్యంలో నెల్లూరులో జరుగు రథయాత్ర వివరాలు శనివారం ఉదయం నెల్లూరు ఇస్కాన్ సిటీలోని ఇస్కాన్ దేవాలయం నందు విలేకరుల సమావేశంలో రథయాత్ర వివరాలు వారు తెలియజేశారు. జనవరి 31వ తేదీ మధ్యాహ్నం గం 2:30కు కలెక్టర్ కార్యాలయం సెంటర్ దగ్గర బయలుదేరి టీటీడీ కళ్యాణ మండపంలో ముగింపు కార్యక్రమం రాత్రి 7 గంటలకు జరుగునని సుఖదేవ స్వామి తెలిపినారు. మనకు ఎంతో దూరంలో ఉన్న పూరీక్షేత్రం లో జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే శ్రీకృష్ణ బలరామ రథయాత్ర మన నెల్లూరు పట్టణంలో 13వసారి వైభవంగా జరుగుచున్నదని తెలిపారు. తాటిపర్తి లోని నిత్యం పూజలు అందుకునే శ్రీ కృష్ణ బలరామ మూలవర్ లనే రథం మీద దర్శించుకొని సేవించుకునే మహాత్భాగ్యం ఉంచడం అయినదని తెలియజేశారు. దేశాన్ని నలుమూలల నుండి వైష్ణవ భక్తులు వచ్చి రథయాత్ర సమయంలో అందరిని ఆనందోత్సవంలో ముంచెత్తే నృత్యములతో హరినామ సంకీర్తన తో విదేశీ భక్తులతో ఉత్సాహభరిత భజన కీర్తనలు జరుగును అని తెలిపినారు.రథయాత్ర ప్రారంభం ముగింపు సమయాలలో భక్తులందరికీ అతిథులకు విందు భోజన ప్రసాదాలు శ్రీ కృష్ణ బలరాములకు 56 వంటకాల నివేదన జరుగును అని తెలిపినారు. రథమునకు ముందు వెనుక భక్తులకు ప్రసాదాలు అందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బుధవారం రథ యాత్ర ట్రైల్ రన్ నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. రథం ముందర మంగళ వాయిద్యాలు రంగవల్లులు, పండరి చెక్కభజనలు, కోలాటాలు, వేషధారణలు మరెన్నో బృందాల నడుమ 'ప్రతి ఒక్కరూ స్వయంగా రథం లాగే అవకాశం', ముగింపులో ప్రతి ఒక్కరూ శ్రీ జగన్నాథుని నేతి దీప హారతి సమర్పించుకునే భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపినారు. నెల్లూరు చుట్టూ ప్రక్కల నుండి ప్రజలు రథ యాత్ర లో పాల్గొనేలా అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు.కేవలం రథంపై దర్శన భాగ్యంతోనే మన అన్ని ఇహపర కోరికలను తీర్చే శ్రీ కృష్ణ బలరాముల కులమత భేదాలు లేకుండా యావత్ జీవకోటిని అనుగ్రహించడానికి మన పట్టణ పురవీధులలో రథారూఢులై వేంచేస్తున్నారని, రథయాత్రలో ముగింపు కార్యక్రమంలో భక్తులందరికీ విందు భోజన ప్రసాదాలు అందజేస్తారని, రథం ఆవరణములో పాదయాత్ర మార్గమంతా ప్రసాదం ప్యాకెట్ల వితరణ జరుగునని తెలియజేశారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి శ్రీకృష్ణ బలరాముల దర్శనం చేసుకుని తరించాలని తెలియజేశారు. పై కార్యక్రమంలో సుఖదేవ స్వామి, మేనేజర్ రాజశేఖర్, ఇంద్రానుజ దాస్, డిబిఎస్ రెడ్డి, గిరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఆరోగ్యానికి, ఐశ్వర్యానికి ప్రతీకగా భావించే రథసప్తమి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రథసప్తమి పర్వదినం ఈ ఏడాది ఆదివారం నాడు రావడం అత్యంత విశేషంగా మారింది. సూర్యుడికి ఇష్టమైన రోజే ఆయన జన్మదినం రావడం వల్ల భక్తులు దీనిని ఎంతో పవిత్రంగా భావిస్తున్నారు. ఏడు జన్మల పాపాలను హరించే సూర్య జయంతి, లోకానికి వెలుగునిచ్చే ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు అదితి, కశ్యప మహర్షి దంపతులకు మాఘ శుద్ధ సప్తమి నాడు జన్మించారు. అందుకే ఈ రోజును సూర్య జయంతిగా జరుపుకుంటారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ పర్వదినం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ప్రకృతిలో వచ్చే మార్పులకు, ఆరోగ్యానికి సంకేతం.

### జిల్లేడు ఆకుల స్నానం.. వెనుక ఉన్న సైన్స్ ఏంటి?

రథసప్తమి అనగానే అందరికీ గుర్తొచ్చేది జిల్లేడు ఆకుల స్నానం. ఏడు జిల్లేడు ఆకులను (శిరస్సుపై ఒకటి, రెండు భుజాలపై, రెండు బాహువులపై, రెండు పాదాలపై) ఉంచుకుని స్నానం చేయడం వెనుక గొప్ప అర్థం ఉంది. ఇలా స్నానం చేయడం వల్ల ఏడు జన్మల పాపాలు, శారీరక రోగాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి. శాస్త్రీయంగా జిల్లేడు ఆకులను 'అర్క పత్రాలు' అంటారు. ఇవి సూర్యరశ్మిని అధికంగా గ్రహిస్తాయి. ఈ ఆకులతో స్నానం చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, చర్మ వ్యాధులు తగ్గుతాయని పండితులు, ప్రకృతి వైద్యులు వివరిస్తున్నారు. సూర్యుడు తన దిశను మార్చుకుని ఏడు గుర్రాల రథంపై ఉత్తర దిశగా ప్రయాణించే రోజే రథసప్తమి. ఈ ఏడు గుర్రాలు వారంలోని ఏడు రోజులకు, ఇంద్రధనుస్సులోని ఏడు రంగులకు (విబ్జీయర్) చిహ్నంగా పరిగణిస్తారు. చీకటిని చీలుస్తూ వెలుగు వైపు సాగే ఈ ప్రయాణం మనిషిని జ్ఞానం వైపు నడిపిస్తుందని నమ్మకం. రథసప్తమి రోజున మరో ముఖ్యమైన ఆచారం ఉంది. ఇంటి ముంగిట కొత్త పాత్రలో, కొత్త బియ్యం, ఆవు పాలతో పరమాన్నం వండుతారు. ఈ ప్రసాదాన్ని నేరుగా సూర్యరశ్మి తగిలేలా ఉంచి, చిక్కుడు ఆకులతో చేసిన రథంలో ఉంచి సూర్య భగవానుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. చిక్కుడు ఆకులలో ఉండే ఔషధ గుణాలు కూడా శరీరానికి మేలు చేస్తాయి. 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అని పెద్దలు అంటారు. అంటే ఆరోగ్యం కావాలంటే భాస్కరుడిని ఆరాధించాలని అర్థం. రథసప్తమి నాడు సూర్య నమస్కారాలు చేయడం, ఆదిత్య హృదయం పఠించడం వల్ల జ్ఞాపకశక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని విశ్వాసం. వసంత ఋతువుకు నాంది పలుకుతూ, చలికాలం నుంచి విముక్తినిచ్చే ఈ రథసప్తమి పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

# ఆత్మకూరు ప్రాంతానికి సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంత ప్రజలకు సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలను అందించేలా నిర్ణయించామని, స్థానిక అభిరామ్, బిఎస్‌ఆర్ హాస్పిటల్స్ సమన్వయంతో ఈకార్యక్రమం నిర్వహిస్తామని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జయరామ్‌యాదవ్, నిర్వాహకులు రంజిత్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులోని రవితేజ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామీణ ప్రాంతమని, సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలకు సుదూరప్రాంతాలకు వెళ్ళాల్సి ఉన్నందున ఈప్రాంతంలో తమవంతుగా సేవాదృక్పథంతో సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలను చేరువచేయాలని భావించామని వారు పేర్కొన్నారు. ఆత్మకూరులోని బిఎస్‌ఆర్ హాస్పిటల్, అభిరామ్ హాస్పిటల్ సమన్వయంతో పలువిభాగాల ప్రత్యేక వ్యాధినిపుణులను అందుబాటులో ఉంచి వైద్యపరీక్షలు, వైద్యసేవలు అందించేలా నిర్ణయించి ముందడుగు వేశామని వారు తెలిపారు. రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈఎన్‌టి, కార్డియాలజీ, యూరాలజి, ఆర్థోపేడిక్ తదితర విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యనిపుణులను నిర్దిష్ట రోజుల్లో ఆత్మకూరులో అందుబాటులో ఉండేలా చేస్తామని పేర్కొన్నారు. సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలకోసం నెల్లూరు, తిరుపతి ప్రాంతాలకు వ్యయప్రయాసలతో వెళుతున్న ఆత్మకూరు ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లు గావించామని రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ జయరామ్‌యాదవ్ మాట్లాడుతూ గుండెసంబంధిత వ్యాధులు వేగవంతంగా పెరుగుతున్నాయని, సమయానికి నిపుణుల చికిత్స అందితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రారంభదశలో ఔట్‌పేషెంట్లుకు సేవలు అందించి తదుపరి అవసరమైతే తదుపరి చికిత్సలకోసం సరైన మార్గనిర్ధేశనం చేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు తమ ఆరోగ్యసమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తాము అందించే సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు పొందాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించడమే తమ ఈ కార్యక్రమ ప్రధానలక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డైట్ లెక్చరర్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని గుడిపాడు క్లస్టర్ పరిధిలోని పెద్దబ్బీపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా వృత్తి విద్య శిక్షణ కేంద్రం నుండి సీనియర్ అధ్యాపకులు డైట్ లెక్చరర్ నటరాజన్ మూర్తి తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించడం జరిగినది, విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలను, నోటు పుస్తకాలను పరిశీలించారు అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సులభతరంలో ఎలా బోధించాలనే విషయంపై సలహాలు ఇవ్వడం జరిగినది. పాఠశాల మధ్యాహ్న భోజనం పరిశీలించి వంటదారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం గుడిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్యారెంటెడ్ ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి నూరు శాతం సాధించుటకు తీసుకోవలసిన విధానాలను వివరించడం జరిగింది. అదేవిధంగా జాదూయి పిటారా ఉపయోగించడం ఫ్లాష్ కార్డ్స్ ఉపయోగించడం, ఉపాధ్యాయులు క్లస్టర్ సమావేశాల యందు టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేయడం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఓ.జ్యోతి ఎంఈఓ-2 డి.సాయి ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు జింక్ సల్ఫేట్ పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండలంలోని రైతులకు నూరు శాతం సబ్సిడీతోజింక్ సల్ఫేట్ పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలకు చెందిన 60 మంది రైతులకు ఒక్కొక్కరికి జింక్ సల్ఫేట్, బయో ఫర్టిలైజర్, యాప పిండి బ్యాగులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని రైతులకు శాస్త్రీయ దిశా నిర్దేశం అందిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా పలు కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు తమ భూమి స్వభావానికి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏ పంటలు వేస్తే బాగుంటుందో ముందుగానే సూచిస్తూ సూక్ష్మ పోషకాల వినియోగంతో దిగుబడులు పెంచుకునే విధంగా చూడాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మట్టి ఆరోగ్య నిర్వహణ పథకం ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద జింక్ సల్ఫేట్ చిలేటేడ్ జింక్ అందజేశారు అలాగే రైతులకు శిక్షణ ప్రాయోగిత ప్రదర్శన కార్యక్రమాలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు అలాగే ఏవో సురేష్ బాబు రైతులకు భూమి ఆరోగ్యం పోషకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రైతు భవిష్యత్తును భరోసాగా మార్చుతున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని మండల టిడిపినాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రతి ఒక్కరు పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలియజేశారు.

# డేటా విశ్లేషణ నైపుణ్యాలతో అంతర్జాతీయ అవకాశాలు

## డిజిటల్ యుగంలో పరిశోధనలకు డేటా విజువలైజేషన్ కీలకం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ప్రస్తుత డిజిటల్ యుగంలో డేటా విశ్లేషణ (డేటా అనాలసిస్), డేటా విజువలైజేషన్, మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పరిశోధన, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రధాన ఆధారంగా నిలుస్తున్నాయని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ రంగాలలో నైపుణ్యం సాధించిన విద్యార్థులు జాతీయంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ విశేష అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో టూరిజం మేనేజ్‌మెంట్, గణాంకశాస్త్ర (స్టాటిస్టిక్స్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ పథకమైన పి ఎమ్–ఉషా (ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్) నిధుల సహకారంతో వారం రోజులపాటు నిర్వహించిన 'ఆర్ ప్రోగ్రామింగ్ అండ్ ఏఎంఓఎస్ ఫర్ డేటా అనాలసిస్ అండ్ విజువలైజేషన్' జాతీయ స్థాయి వర్క్‌షాప్ నేటితో ఘనంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆధునిక సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానంపై ప్రాయోగిక అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఆర్ ప్రోగ్రామింగ్, ఏఎంఓఎస్ వంటి టూల్స్ పరిశోధనల్లో డేటాను సమర్థవంతంగా విశ్లేషించేందుకు, ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. డేటా విజువలైజేషన్ ద్వారా క్లిష్టమైన సమాచారాన్ని సులభంగా అర్థమయ్యే రూపంలో ప్రదర్శించవచ్చని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ రుచికా మల్హోత్రా మాట్లాడుతూ.. మిషన్ లెర్నింగ్, డేటా అనాలిటిక్స్ పరిశోధన రంగ ముఖచిత్రాన్ని వేగంగా మార్చుతున్నాయని తెలిపారు. ఆర్ ప్రోగ్రామింగ్, ఏఎంఓఎస్ టూల్స్ సహాయంతో మిషన్ లెర్నింగ్ మోడళ్లను అభివృద్ధి చేసి పరిశోధనల్లో అత్యంత ఖచ్చితమైన ఫలితాలను ఎలా సాధించవచ్చో ఆమె సవివరంగా వివరించారు. డేటా ఆధారిత నిర్ణయాలలో ఈ సాంకేతిక పరిజ్ఞానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అదేవిధంగా మరో రిసోర్స్ పర్సన్, బెంగళూరు టీసీఎస్ (టీసిఎస్) సంస్థకు చెందిన ఏఐ ఆర్కిటెక్ట్, డేటా సైంటిస్ట్ శ్రీ మృత్యుంజయ హిరేమత్ మాట్లాడుతూ.. గణాంక విశ్లేషణ, డేటా సైన్స్ రంగాల్లో పైథాన్ (పైతాన్ ) సాఫ్ట్‌వేర్ ప్రాధాన్యతను వివరించారు. డేటా క్లీనింగ్, డేటా అనాలిసిస్, డేటా విజువలైజేషన్, మిషన్ లెర్నింగ్ మోడళ్ల అభివృద్ధిలో పైథాన్‌ను ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలో ప్రాయోగిక ఉదాహరణలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపాల్స్, పిఎం–ఉషా కోఆర్డినేటర్ ఆచార్య జి.విజయ ఆనంద్ కుమార్ బాబు, పిఎం–ఉషా యాక్టివిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కోట నీలం మణికంఠ, సహ–సమన్వయకర్తలు డాక్టర్ పి.సుజాత, డాక్టర్ ఆర్‌వివిఎస్ నాగభూషణ రావు, డాక్టర్ సిహెచ్. ప్రసూన, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఆచార్య అందే ప్రసాద్, డీన్ సీడీసీ డాక్టర్ ఎం.హుసేనయ్య, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచి ప్రవర్తన పై జాతీయ స్థాయి అవార్డులు



## ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మే జయ మహా పాత్ర

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా యాజమాన్యం జాతీయస్థాయిలో ఫోరమ్ ఆఫ్ బిహేవియరల్ సేఫ్టీ నుండి ప్రతిష్టాత్మక బిఎస్ అవార్డులను గెలుచుకున్నట్లు శనివారం మీడియా పరంగా ప్రకటించింది. పూణేలో నిర్వహించిన 10వ వార్షిక జాతీయ బిబిఎస్ సమావేశంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా, బృందానికి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ప్లాటినం బెంచ్‌మార్క్ అవార్డు, లాంగ్–టర్మ్ ఇంప్లిమెంటేషన్ సైట్ అవార్డు, బిబిఎస్ లీడర్‌షిప్ అవార్డు, బిబిఎస్ అబ్జర్వర్స్ సర్టిఫికేట్ అవార్డులు ఉన్నట్లు ప్రాజెక్ట్ సీఈవో తెలియపరిచారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జనమేజయ మహాపాత్ర మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో ఈ ప్రతిష్టాత్మక బిబిఎస్ అవార్డులను అందుకోవడం సంస్థ అంతటా ప్రవర్తన ఆధారిత భద్రతను పొందుపరచడంలో మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అన్నారు. కార్యాలయంలో శూన్య హాని సాధించే దిశగా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బృందానికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. బిహేవియరల్ సైన్స్ యొక్క అనువర్తనంగా, పరస్పర ఆధారిత భద్రతా సంస్కృతిని పెంపొందించడానికి శూన్య హాని వైపు ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అత్యంత ప్రభావవంతమైన విధానాలలో ఒకటిగా బిబిఎస్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టిస్తూనే నమ్మకమైన, స్థిరమైన ఇంధన పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. భద్రత, విశ్వసనీయత, స్థిరత్వం దాని కార్యకలాపాల ప్రధాన అంశంగా, కంపెనీ భారత దేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడానికి దోహదపడుతూనే ఉందని తెలిపారు. బిబిఎస్ పద్ధతులను కంపెనీ అమలు చేస్తోందన్నారు. భద్రతా నైపుణ్యంలో దాని నాయకత్వాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

# మొగళ్ళూరులో బాల్యవివాహాలపై అవగాహన



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మొగళ్ళూరు అంగన్‌వాడీ కేంద్రంలో జుజజజు డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్, ఎడ్యుకేషన్‌లో భాగంగా బాల్యవివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త బుజ్జమ్మ మాట్లాడుతూ.. చిన్న వయసులో జరిగే వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రారంభ బాల్య దశలో సరైన సంరక్షణ, విద్య అత్యంత కీలకమని వివరించారు. బాలికలను చదివించి, స్వావలంబన దిశగా ప్రోత్సహించినప్పుడే బాల్య వివాహాల వంటి సామాజిక దుష్ప్రవర్తనలకు అడ్డుకట్ట వేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు. చివరగా 'బాల్యవివాహాలు రద్దు – బాలికల భవిష్యత్తు రక్షణ' అనే నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## శ్రీ స్వామివారిని దర్శంచింకున్న భక్తులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెంచలకోన క్షేత్రంలో శనివారం ఉదయం 4.00 శ్రీ స్వామి వారికి అభిషేకం, 10.30కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం 5.30.లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారని, దేవస్థానం ఏసీ అండ్ ఈఓ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శ్రీ స్వామివారిని దర్శించిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అవసమైన చర్యలు చేపట్టారు.

## నేడు యధావిధిగా విద్యుత్ బిల్లుల స్వీకరణ

▶ సూపరిండెంటింగ్ ఇంజనీరు కే.రాఘవేంద్రం

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఈనెల 25న(ఆదివారం) సెలవు దినమైనప్పటికీ ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ. నెల్లూరు జిల్లా ఆధీనంలో ఉన్న అన్ని కరెంట్ బిల్లు వసూలు కేంద్రాలు యధావిధిగా పనిచేస్తాయని సూపరిండెశీటెంటింగ్(ఇంజనీరు కే.రాఘవేంద్రం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని సహృదయులైన విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో కరెంట్ బిల్లులు చెల్లించి విద్యుత్ పంపిణీ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

# సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా దృక్పథం

- సొంత నిధులు వెచ్చించి మెయిన్ రోడ్డు గుంతలు పూడ్చివేత
- మన పరిసరాల శుభ్రత.. మనందరి భాధ్యత
- సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకరయ్య



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** మన పరిసరాల పరిశుభ్రత.. మనందరి భాధ్యత అన్న సందేశాత్మాక నినాదపు ఆచరరణలో భాగంగా స్వేచ్ఛాయుత.. ఆరోగ్యకర సమాజాభివృద్ధిలో మేము సైతం అంటూ శనివారం స్వచ్ఛందంగా ముందుకొచ్చిన సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ సభ్యులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 26వ వార్డు విక్రమ్ నగర్ ప్రాంత ప్రజల సౌకర్యార్థం మెయిన్ రోడ్డు మార్జిన్ లో ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను సొంత నిధులు వెచ్చించి తొలగించడంతో సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ.. 26వ వార్డు విక్రం నగర్ రహదారి మార్జిన్‌లో గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు గత 3 నెలల క్రితం గుంతలు తవ్వి పూడ్చకుండా అలాగే వదిలేసి వెళ్లిపోయారని, దీంతో గుంతల మయమైన రోడ్డు మార్జిన్ అద్వాన్న స్థితికి చేరుకోవడంతో.. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో మన ఊరు, మనం నివసించే ప్రాంతం అభివృద్ధి తోపాటు మౌలిక వసతుల కల్పనలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో తన మిత్రులు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ సభ్యులైన చెంచు రామనాయుడు. వెంకటేశ్వర్లు, రాము, దశరథ రామిరెడ్డి, తిరుపతి తదితరుల సౌజన్యపు సహకారంతో అస్తవ్యస్తంగా మారిన మెయిన్ రోడ్డు గుంతలను జేసిబి ద్వారా పూడ్చి వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విక్రమ్ నగర్ పరిసర ప్రాంతాల్లోని నిర్వాసితులు వేసే చెత్త చెదారాలతోపాటు మధ్యాహ్నం వేళ భోజనం చేస్తున్న ఆటో వాలాలు, తాపీ పనులు చేసే కూలీలు నిర్లక్ష్యంగా విసిరి పారేస్తున్న ఎంగిలి విస్తర్లు, ఖాళీ వాటర్ బాటిళ్లు పారిశుద్ధ్యం తిష్ట వేసేందుకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కారణమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా మన పరిసరాల పరిశుభ్రత, మనందరి బాధ్యతగా గుర్తించి చెత్తను డస్ట్ బిన్‌లలో మాత్రమే వేయాలని, నిర్వాసిత ప్రాంతాలకు చుట్టుపక్కల, బడి, గుడి, ఇళ్ల మధ్యన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నారాయణ హాస్పిటల్‌లో అరుదైన మెదడు శస్త్రచికిత్స



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో రాస్మసెన్ ఎన్సెఫలైటిస్ అనే అరుదైన తీవ్ర నరాల వ్యాధితో బాధపడుతున్న, విజయవాడకు చెందిన 11 ఏళ్ల రేవంత్ అనే బాలునికి మెదడు శస్త్ర చికిత్సను నారాయణ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ ఎన్ఎ.సాయి కిరణ్ మాట్లాడుతూ.. తీవ్రమైన నరాల వ్యాధితో 11ఏళ్ల బాలుడు రోజుకు 10నుంచి 20సార్లు వచ్చే ఫిట్స్ వ్యాధితో బాధపడుతుండేవాడని, దీనికి శస్త్రచికిత్సగా వర్టికల్ హెమిస్పెరోటమీ అనే అధునాతన శస్త్రచికిత్సలో ప్రభావితమైన మెదడు భాగాన్ని వేరుచేయడం ద్వారా మూర్ఛవ్యాధి వ్యాపించకుండా చేయవచ్చునని, శస్త్రచికిత్స అనంతరం బాలుడికి ఎటువంటి ఫిట్స్ లేకుండా సాధారణంగా ఉన్నాడని తెలిపారు. శస్త్రచికిత్సకు అవసరమైన అత్యంత అధునాతన పరికరాలు 32 ఛానల్ వీడియో ఈఈజి, 3 టెస్లా ఎమ్మారై తదితర పరికరాలు నారాయణ హాస్పిటల్లో అందుబాటులో ఉండటం గర్వకారణమని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డాక్టర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. మూర్ఛ శస్త్రచికిత్సకు అవసరమైన అత్యంత అధునాతన పరికరాలు, వినూత్న చికిత్సా పద్ధుతులు, న్యూరాలజి, న్యూరోసర్జరీ, అనస్థీషియా వైద్యుల సమిష్టి కృషితో ఈ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ చికిత్సలను నారాయణ హాస్పిటల్ యాజమాన్యం, ప్రభుత్వ సహకారంతో ఇన్సూరెన్స్, ఈహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.ప్రభావతి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూర్ఛవ్యాధికి శస్త్రచికిత్సలు చేస్తున్న ఏకైక హాస్పిటల్ నారాయణ మాత్రమేనని, క్లిష్టమైన, అరుదైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్న న్యూరో సైన్సెస్, అన స్థీషియా వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం హాస్పి టల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రావులపల్లి హరీష్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా 75కి పైగా మూర్ఛ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, దేశంలో కొద్ది చోట్ల మాత్రమే చేయగలిగిన ఈ శస్త్రచికిత్సలను రాష్ట్రంలో ఒక్క నారాయణ హాస్పిటల్లో మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, లక్షల్లో ఖర్చయ్యే ఈ శస్త్రచికిత్సలను నారాయణ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీలో ఉచితంగా నిర్వహిస్తున్నామని, దేశంలోనే నారాయణ హాస్పిటల్ ఒక ప్రత్యేక వైద్యాలయంగా చూడాలన్న మా ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ నారాయణ ఆశయాలకు అనుగుణంగా పనిచేయడమే మా లక్ష్యమన్నారు. కార్యక్రమంలో న్యూరో అనస్థిటిస్ట్ డాక్టర్ల బృంద, హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 30వ డివిజన్ కొత్తూరు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో రవిచంద్ర గిరిజన కాలనీ నందు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిపథకాన్ని కొనసాగించాలని, పట్టణ ప్రాంతాల్లో విస్తరింప చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇంటింటికి తిరిగి కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మాదాల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆకలి తీర్చే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింప చేయాలని సిపిఎం అనేక ఏళ్లుగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఉంది. ఈ చట్టాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో విబిజి రాంజీ పేరుతో ఉన్న పనికి గ్యారెంటీ లేకుండా చేశారు. మరో ప్రక్క కార్మిక చట్టాలలో మార్పులు తెచ్చి 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. కష్టం చేసే కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్నారు. విద్యుత్ చార్జీలు ఇంటి పన్నులు పెంచేశారు. అనేక ఏళ్లుగా నివాసాలు ఉండే ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి పట్టణాలకు విస్తరింప చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కట్ట సతీష్, సిఐటియు రూరల్ అధ్యక్షులు మల్లా సుధాకర్,రూరల్ కమిటీ సభ్యులు బి.నాగేశ్వర్ రెడ్డి, కొత్తూరు శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు స్థానిక గిరిజన కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటా : కుర్రా రత్తయ్య



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రతి టీడీపీ కార్యకర్తకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని మండల టీడీపీ యువ నాయకులు కుర్రా రత్తయ్య తెలిపారు. రానున్న రోజుల్లో వెనుకబడిన సీతారామపురం మండలంలో వలసలు నివారణ ప్రజలకు ఉపాధి మార్గాలు చూపేలా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఏదో ఒకటి చేసి ఈ ప్రాంతాన్ని ముందుకు తీసుకువెళ్లాలని తపిస్తున్నారని తెలిపారు. వ్యాపారిత్య బెంగళూరు, హైదరాబాద్, నగరాల్లో స్థిరపడ్డ మండల వాసులతో ఎప్పటికప్పుడు ఆయన సంప్రదింపులు చేస్తున్నారని తెలిపారు. తాను సైతం మండలంలో ఎటువంటి కార్యక్ర మాలు చేపడితే ఈ మండల ప్రజలకు మేలు చేకూరుతుందో అటువంటి కార్యక్రమాలన్నీ చేసేలా ముందుండి నడిపిస్తానని తెలిపారు. మండలంలో 14 పంచాయతీలలో ప్రతి పంచాయతీలో వలసల ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా స్థిరపడ్డ వారంతా ఎప్పటికైనా సొంత గ్రామాలకు సొంత మండలానికి రావలసిన వారమేనని తెలిపారు. గత సీతారాంపురం మండలం కంటే, ఎమ్మెల్యే కాకల సురేష్ గెలిచిన తర్వాత సీతారామపురం చాలా తేడా ఉందని తెలిపారు. మండలంలో నాలుగు వరసలు రహదారులు నిర్మాణం, ఆరు వరుసల రహదారులు పనులు శరవేయంగా జరుగుతున్నాయని, ఇవి పూర్తయితే ఈ ప్రాంతంలో సైతం పారిశ్రామిక అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాంటి సమయాల్లో ఇతర ప్రాంతాలలో వ్యాపారం చేసుకుంటున్న తమలాంటి వారంతా ఒక తాటిపై వచ్చి, ఈ ప్రాంతంలో వ్యాపార కార్యక్రమాలు చేపడతామని, తద్వారా మండల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఆరు వరుసల రహదారి పూర్తి అయితే కడప జిల్లా బ్రహ్మంసాగర్ నీళ్లు, గుండ్ల బ్రహ్మేశ్వర, నీళ్లు పోరుమామిళ్ల మీదుగా, సీతారాంపురం ఆరు వరసల రహదారి టర్నల్ గుండా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సీతారామపురం ఉదయగిరి మండలాలకు 1.ఎంసీ నీరు సాధించే విధంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని పోతామని తెలిపారు. మండల ప్రజలకు మేలు జరుగుతుందంటే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎంత వరకైనా వెళ్లి సాధించుకునే గొప్ప మనసున్న వ్యక్తిని కొనియాడారు. మండలాన్ని అభివృద్ధి చేయాలని తపన ఉన్న ప్రతి ఒక్క నాయకులు, కాకర్ల సురేష్ నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీని బలపరచాలని, తద్వారా మండల ప్రజలకు మంచి చేకూరుతుందని తెలిపారు. మండలంలోని బీసీలంతా ఒకే తాటిపై వచ్చి మండలంలో తెలుగుదేశం పార్టీ రెపరెపలాడేలా చూడాలని తెలిపారు. మండలంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉంటేనే అనుకున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి సాధించగలరని, ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త తెలుసుకోవాలని తెలిపారు. ఏదైనా అభివృద్ధి జరగాలంటే బలమైన సమూహం ఉంటేనే సాధ్యమవుతుందని తెలిపారు. బలం లేనప్పుడు మన గురించి ఎమ్మెల్యే రాష్ట్ర స్థాయి నాయకులతో మాట్లాడిన ఉపయోగం ఉండదని దీన్ని ప్రతి కార్యకర్త గ్రహించాలని తెలిపారు.

# తడి పొడి చెత్త వేరు చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో స్వచ్ఛ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ నెల 'జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర' అన్న అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమాలలో భాగంగా స్థానిక హరనాథపురం కూడలి సమీపంలోని నగరపాలక సంస్థ యుజీడీ పంప్ హౌస్ వద్ద అధికారులు, పారిశుధ్య కార్మికులతో కమిషనర్ 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర' ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం కార్మికులందరికీ పీపీఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తడి పొడి చెత్తను విడిగా సేకరించడం ద్వారా మాత్రమే వాటిని కంపోస్ట్ చేయగలమని, చెత్త సేకరణ వాహనాలకు వ్యర్థాలను అందించేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ నియమాన్ని పాటించాలని సూచించారు. వ్యర్థాలను రీసైక్లింగ్ చేసే ఉన్నతమైన ఆలోచనలపై ప్రజలందరికీ అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టిపిఆర్ఓ వాసు బాబు, నగరపాలక సంస్థ డీఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ నరేంద్ర, సఫాయి కర్మచరీలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.హనుమంతయ్య మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రశాంత ఎన్నికలు జరపాలని మతం, జాతి, కులం, వర్గం, భాష వంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలునిచ్చారు. ఈ సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞను విద్యార్థినీ విద్యార్థులుతో ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వీవీ రమణారెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు సన్మానం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ టీడీపీ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మైటీడీపీ యాప్‌లో ఉదయగిరి నియోజకవర్గంలో మొదటి స్థానంలో ఉండేందుకు కృషిచేసిన వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బత్తుల ఆనంద్‌ని గుర్తించి వారిని ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే కార్యకర్తలకు ఖచ్చితమైన గుర్తింపు ఉంటుందని తెలిపారు తెలుగుదేశం కార్యకర్తలు ఒక సైనికుల్లాగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి పి.మాల్యాద్రి ఇతర దేశం నేతలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేదల ఇంట సౌర విద్యుత్ కాంతులు ప్రభుత్వ లక్ష్యం



- ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ విద్యుత్ ప్లాంట్లు
- జిల్లా పర్యవేక్షక ఇంజనీరు కే.రాఘువేంద్రం

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** దారిద్ర రేఖకు దిగువ నున్న సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు చెందిన నిరుపేద ప్రజల ఇళ్లలో సౌర విద్యుత్ కాంతులు నింపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు జిల్లా పర్యవేక్షక ఇంజనీరు కే.రాఘువేంద్రం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సోలార్ విద్యుత్ సేవలకు సంబంధించి జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమాలు.. సాధించిన పురోగతిపై శనివారం స్థానిక దుర్గామెట్ట వద్దనున్న విద్యుత్ భవన్ సర్కిల్ కార్యాలయం నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించడంతోపాటు దిశా నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ రాఘువేంద్ర మాట్లాడుతూ.. విద్యుత్ భారం తగ్గించడమే ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. విద్యుత్ చార్జీల భారంతో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం పేదల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మరింత ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో, ప్రస్తుతం ఉచిత విద్యుత్ పొందుతున్న లబ్ధిదారులందరికీ ఉచితంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే జిల్లాలో 32 534 మంది లబ్ధిదారులకు సోలార్ ప్లాంట్లు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ముందు చూపుతో తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాలో మొత్తం 32,534 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా విద్యుత్ శాఖ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.ఒక్కో ఇంటికి 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సుమారు రూ.1.25 లక్షలు చొప్పున ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు.

### గ్రామాల వారిగా సమగ్ర సర్వే.. అర్హుల వివరాల సేకరణ

ఈ పథకం సమర్థవంతమైన అమలుకు విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారా జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రామాలు వారిగా సమగ్ర సర్వే నిర్వహించడం జరిగిందని ఎస్ఈ రాఘువేంద్రం తెలిపారు. ప్రత్యేకించి ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారుల సంఖ్య, వారిలో నిబంధనలకు అనుగుణంగా ఉచిత విద్యుత్ పొందుతున్న వారి వివరాలను సేకరించి, జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలని నివేదికను ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. సోలార్‌కు అనువైన ఇళ్లకే ప్లాంట్లు కేటాయించడం జరుగుతుందని, అందులో భాగంగా చేపట్టిన సర్వే ద్వారా సౌర పలకలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉన్న ఇళ్లను మాత్రమే పరిగణలోకి తీసు కోవడం జరిగిందన్నారు. పూరి గుడిసెలు, రేకుల షెడ్లు వంటి నిర్మాణాలు ఉన్న ఇళ్లలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సాధ్యపడదని, అటువంటి ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులకు యథావిధిగా ఉచిత విద్యుత్ సరఫరా ప్రక్రియ కొనసాగుతుందన్నారు. స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయడానికి విద్యుత్ శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన పనులు అతి త్వరలోనే ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషాద్రి బాల చంద్ర, మన్నేపల్లి శ్రీధర్, రమేష్ చౌదరి, లక్ష్మి నారాయణ, బెనర్జీ, భాను నాయక్, పరందామయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్ల తోపాటు వెండర్స్ పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

### బాలికను కాపాడుదాం, దేశాన్ని నిర్మిద్దాం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని కిమ్స్ హాస్పిటల్ వారు శనివారం ఉదయం 3కిలోమీటర్ల అవగాహన వాక్ ను నిర్వహించారు. బాలికలు సమాజానికి పట్టుకొమ్మలు. ఆమె చదువు, ఆరోగ్యం, భద్రత, హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. బాలికలను వివక్ష లేకుండా ప్రేమించి, సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. 'బాలికను కాపాడుదాం దేశాన్ని నిర్మిద్దాం' అనే సంకల్పంతో బాలిక విద్యను ప్రోత్సహించి, బాల్య వివాహాలను అరికట్టి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే బాలికలకే మద్దతు ఇద్దాం. బాలికే భవిష్యత్–బాలికే శక్తి– బాలికే దేశ గర్వం. అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తు కిమ్స్ హాస్పిటల్ ఈ అవగాహన 3 కిలోమీటర్ల నడక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యూనిట్ హెడ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మి, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సిఎస్ శ్రీనివాస రాజు, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కే.బాలకొండయ్య, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్. టిజి.లక్ష్మీదుర్గ, న్యూరాలజిస్ట్ డాక్టర్ జి.సంఘమిత్ర, న్యూరాలజిస్ట్ డాక్టర్ అభినయ రెడ్డి, చీఫ్ అనస్థీషియాలజిస్ట్ డాక్టర్. శేషయ్య, హెచ్ఓడి ఇంటెన్సివిస్ట్ డాక్టర్ వి.జగదీష్, జనరల్ సర్జన్ డాక్టర్ జగదీష్, పాథాలజిస్ట్ డాక్టర్ బి.ప్రసాద్, సీనియర్ మైక్రో బయాలజిస్ట్ డాక్టర్ దీప్తి, సీనియర్ డెంటిస్ట్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు, గైనకాలజిస్ట్ డాక్టర్ మోహన సాయి రూపా, పీడియాట్రిషన్ డాక్టర్ ఆర్.మురార్జీ, పీడియాట్రిషన్ డాక్టర్ జి.హిమబిందు సాయి, మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రీధర్ రెడ్డి, హాస్పిటల్స్




సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొని 3కే అవగాహన వాక్‌ను విజయవంతం చేశారు. జనవరి 1 నుంచి 31 వరకు జరుగుతున్నటువంటి గర్భాశయ ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం కాలంలో మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు వేగంగా పెరుగుతున్నందు వలన వాటిపై సరైనటువంటి అవగాహన పెంచుకొని సమయానికి తగు టీకాలను తీసుకుంటే, ముందు జాగ్రత్తగా చేసుకున్నటువంటి ఆరోగ్య పరీక్షలు ద్వారా ఈ వ్యాధులను పూర్తిగా నివారించవచ్చునని కిమ్స్ మేనేజ్మెంట్ వారు తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ ను అతి తక్కువ ధరకే మహిళలకు కిమ్స్ హాస్పిటల్ నందు అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా మహిళలందరికి ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలకు అవగాహన కల్పించుటకై నిర్వహించినటువంటి ఈ వాక్‌ను విజయవంతం చేసినటువంటి కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లకు, సిబ్బందికి, నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు తమ ధన్యవాదాలు తెలియజేశారు.

# పిడతా పోలూరులో స్వచ్ఛ రథం ప్రారంభం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పిడతా పోలూరు గ్రామపంచాయతీలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించింది. జిల్లా పంచాయతీ అధికారి వసుమతి హాజరై పచ్చ జెండా ఊపినారు. ఎంపీడీవో నాగమణి, ఇన్చార్జి పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ పాలకులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఇళ్లల్లోని నిరుపయోగమైన వస్తువులను స్వచ్ఛ రథం వాహనంలో వేసి ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారంతో నిత్యవసర సరుకులు తీసుకోవచ్చు అని జిల్లా పంచాయతీ అధికారి తెలియజేసినారు.

## సోమశిలలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో మండల తెలుగుదేశం పార్టీ, సోమశిల మాజీ ఎంపీటీసీ యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లోకేష్ జన్మదిన వేడుకలు కట్ చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సోమశిల గ్రామం అధ్యక్షులు ముక్కు పుల్లయ్య, మండల తెలుగుదేశం నాడు కేడి యూనియన్ అధ్యక్షులు పోకల శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం నాయకులు పార్థసారధి నాయుడు, కొప్పాల నరసింహులు, ముక్కు నాగరత్నం, పొంగూరు మురళి, పెరుమాళ్ళ రవికుమార్, సుబ్బారావు, ఉదయగిరి శ్రీకాంత్, కొప్పాల హరి, ఉదయగిరి శ్రీహరి, మస్తాన్ భాష, వెంకటరమణ, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## యాచకుడు మృతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం కేంద్రంలో శనివారం యాచకుడు మృతి చెందారు. రెవిన్యూ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీస్ శాఖ అధికారులు సంఘటన స్థలం పరిశీలించారు. మృతుడి వివరాల కోసం పోలీస్ శాఖ విచారించింది. మృతదేహాన్ని శవ పంచనామా కోసం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రావుల దశయ్య గౌడ్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రావుల దశరదరామయ్య గౌడ్ ను వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ వర్గానికి చెందిన తన పై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్‌కి, జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాన్నారు.

## ప్రజలు ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి సూచించారు. శనివారం ఆయన తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 20వవార్డుపరిధిలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన వార్డులో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం అమలుచేస్తున్న కార్యక్రమాలను గురించి, మౌళికవసతుల కల్పన గురించి ఆయన వివరించారు. కాగా ప్రజలు తమవంతుగా ఆరోగ్యంగా ఉండేందుకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన కోరారు. చెత్తాచెదారాలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు టిడిపి నాయకుడు నాగులూరు చిన్నబ్బయ్య, 19వవార్డు ఇన్‌చార్జ్ ఇనయతుల్లా, సచివాల అడ్మిన్ మహిషానే, ఇంజనీర్ కుమార్, సిబ్బంది, రాజు, ఎంఎస్‌కె, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం ఓడిఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలోని ప్రతి గ్రామం ఓడిఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దబడాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దన్నారు. ప్రతినెల మూడవ శనివారం జరిగే ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత బహిరంగ మల విసర్జన చేయకుండా ఉండేలా సంబంధిత అధికారులు పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి అనేవిధంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే మన ఇంటిలోని చెత్తా చెదారాన్ని రోడ్లపై వేయకుండా పంచాయతీలు అందించిన డస్ట్ బిన్లలో వేయాలన్నారు. ఆ గ్రామం పరిశుభ్ర వాతావరణంలో ఉంటే ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రజలు విషయాన్ని తెలుసుకొని పంచాయతీ అధికారులకు సహకరించాలన్నారు. అలాగే చెత్త నుండి సంపద కేంద్రం మన గ్రామంలో ఏర్పాటు చేయబడిందని తెలిపారు. చెత్తను ఇక్కడ డంపు లేదా కుప్పగా వేయకుండా చెత్తను ఇంటి నుండి సేకరించి తడి చెత్త ద్వారా వర్మి కంపోస్ట్ ఎరుగును తయారు చేస్తారని అన్నారు మరియు పొడి చెత్తను పునర్వినియోగం చేయడానికి వివిధ రకాలుగా వేరుచేసి ఉపయోగిస్తారని తెలిపారు. దీని వలన గ్రామము శుభ్రంగా ఉండటమే కాకుండా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించబడుతుందని అలాగే పర్యావరణ పరిరక్షణ సంపద సృష్టించే అవకాశం ఉంటుందన్నారు ప్రజలందరూ ప్రతిరోజు మీ ఇంటికి వచ్చే పంచాయతీ గ్రీన్ అంబాసిడర్స్ కు మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్త మరియు హానికరమైన చెత్తగా వేరు చేసి ఇవ్వాలన్నారు తడి చెత్తను ఏ రోజుకు ఆ రోజు గ్రీన్ లేదా ఏదో ఒక డబ్బాలో వేసి ఇవ్వాలన్నారు పొడి చెత్తను ఒక బ్యాగులో రెండు మూడు రోజులకు ఒకసారి లేదా సంచి నిండినప్పుడు పంచాయతీ అంబాసిడర్స్ కు అందించాలన్నారు. ఈ విధంగా ప్రజలందరూ మీ ద్వారా ఏర్పడే చెత్తను గ్రామపంచాయతీ అంబాసిడర్స్‌కి అందించి మన గ్రామ పంచాయతీని స్వచ్ఛ గ్రామంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.

# వెలుగు ఆధ్వర్యంలో నారి సీఆర్పీల శిక్షణ కార్యక్రమం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు వెలుగు కార్యాలయంలో శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నారీ సిఆర్పి లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఏపిఎం సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు పొదుపు సంఘ సభ్యులు నిర్వహణ రుణాల మంజూరు నిర్వహణ అంశాలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మహిళా మనులను ప్రోత్సహిస్తున్న విధానాన్ని వివరించారు. ప్రతి ఒక్క మహిళ అధికారి కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు ప్రభుత్వ ప్రోత్సాహాలతో సద్వినియోగపరచుకొని ప్రతి ఒక్కరూ ఆర్థిక భరోసాను పెంపొందించుకోవాలన్నారు ఏపిఎం సుధాకర్ మాట్లాడుతూ.. సిఆర్పిలు తమ కేటాయించిన పది సంఘాలకు చెందిన సభ్యురాళ్ల ఫోన్ నెంబర్లను సేకరించి సంఘం పుస్తకాలలో రాయాలన్నారు సభ్యురాలు వారిగా నంబరు సంఘ పుస్తకాలలో నమోదు చేయాలన్నారు. ప్రతినెల సంఘ సమావేశం నిర్వహించవలసిన విధానం పుస్తకాలు రాసే విధానం అనేక్యూర్ టు రాసే విధానం మన డబ్బు మన లెక్కలు యాప్‌పై శిక్షణ ఇచ్చారు ప్రతినెలా 10సంఘాలకు తప్పనిసరిగా జియో ఫెన్సింగ్ ఎఫ్ఆర్ఎస్‌లను ఉపయోగించి సమావేశం నిర్వహించాలన్నారు అక్కడే పుస్తకాలను రాయాలని సంఘ లీడర్లు సభ్యులు సంతకాలు చేయాలన్నారు గ్రూపు సభ్యులు లెక్కలు సరిచూసుకోవాలన్నారు పెత్తనం చెలాయించడం తక్కువగా చూడడం చేయరాదన్నారు సంఘ సమాచారం కానీ వ్యవహారాలు కానీ బహిర్గతం చేయకూడదన్నారు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి సర్పంచి ఎన్.సుజనా ఎంపీపీ వనిపెంట హైమావతి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మండల దేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ఈవో పీఆర్డి కె.రామారావు ఇతర నాయకులు సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బీసీ ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేయండి..

- ఇంటి స్థలం కేటాయింపు తోపాటు నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలి
- బీసీ చైతన్య సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరంభాకం చంద్రశేఖర్



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వివిధ స్థాయిల బీసీ ఉద్యోగుల సంక్షేమార్గం సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రాష్ట్ర బీసీ చైతన్య సమితి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆరంభాకం చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలోని వివరాలలో ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెనుకబడిన కులాలు బీసీలు ప్రజలు ఉద్యోగులపై ఎనలేని ప్రేమ గౌరవాభిమానాలు ఉన్నాయని అనేక పర్యాయాలు బీసీలకు సముచిత స్థానాలతో ప్రాధాన్యత కల్పించిన చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతిగా నిలిచారని ఆయన కొనియాడారు బీసీ కులాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని.. బీసీలను అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. సాధారణ వాచ్మెన్ స్థాయి నుంచి ఉన్నతాధికారి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బీసీ ఉద్యోగులకు సొంత ఇంటి కలలు సాకారం చేసేందుకు అవసరమైన నివేశన స్థలం కేటాయింపుతో పాటు ఇంటి నిర్మాణం బాధ్యతలను కూడా రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, ఆయా ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పగలు, రాత్రి అన్న తేడాలు లేకుండా అకుంఠిత దీక్ష, పట్టుదల, కృషితో అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎందరో బీసీ ఉద్యోగులకు కనీస అవసరమైన ఇంటి స్థలం గాని, సొంత ఇల్లు గాని లేకుండానే ఉద్యోగ విరమణలు చేస్తున్నారని, ఇదే క్రమంలో తమ తమ సర్వీసు కాలమంతా సంపాదించిన సోమ్మంతా కుటుంబ పోషణ, ఇంటి ఆద్దెలు, పిల్లల చదువులకే ఖర్చు చేయడంతో సొంత ఇంటికి నోచుకోక తాము బాడుగలకు ఉన్న ఇళ్లలోనే కన్నుమూస్తున్న బాధాకరమైన సంఘటనలు అనేకం ఉన్నాయని, ఇలాంటి దయనీయ, దురదృష్టకర పరిస్థితులు చూస్తుంటే మనస్సు ఆవేదనతో తరుక్కుపోతుందన్నారు. ఇప్పటికైనా చొరవ చూపి బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంతోపాటు పట్టభద్రులై ఉండి పదవీ విరమణ సమయానికి రెండేళ్లలోపు కాల పరిమితి కలిగిన ఉద్యోగులకు స్పెషల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, బీసీల పక్షపాతిగా ప్రభుత్వానికి ఉన్న పేరును సార్థకం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా యువజన సంక్షేమశాఖ (సెట్నెల్), కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం డైకస్ రోడ్డు సెంటర్లోని వియాని హోం నందు అమృత చిన్నపిల్లల హాస్పిటల్ వారి సౌజన్యంతో అవగాహన సదస్సు, ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమృత చిన్న పిల్లల హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బి.రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. భారతదేశమంతటా ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటారని, 2026లో భారతీయ సమాజంలో బాలికల ప్రాముఖ్యత, హక్కులు పురోగతి, ఆరోగ్యం గురించి ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారని అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం భారతదేశంలో చైతన్యం కల్పిస్తుందని అన్నారు. ఇది ప్రతి ఆడపిల్లను రక్షించడం, మద్దతు ఇవ్వడం, ఉద్ధరించడంపై దృష్టి పెడుతుందని, బాలికల చట్టపరమైన, సామాజిక హక్కుల గురించి అవగాహన కల్పించడం, లింగ వివక్ష, పక్షపాతం, బాల్య వివాహం, ఆడ భ్రూణహత్య, పోషకాహార లోపం, విద్యకు పరిమిత ఆంక్షలు వంటి తీవ్రమైన సవాళ్లను పరిష్కరించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. అనంతరం పిల్లలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసి, చిన్నారులకు బిస్కెట్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.రాజశేఖర్ రెడ్డిని వియాని హోమ్ సిస్టర్స్, పిహెచ్‌పి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, సెట్నేల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, వియాని హోం సిస్టర్స్ రమ, జయ, మ్యాగీ, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సులభ రీతిలో మెలకువలతో కూడిన బోధన చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభరీతిలో మెలకువలతో కూడిన విద్యా బోధనచేయాలని ఎంఈవో–1 వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం మండలంలోని గండిపాళెం పాఠశాల సముదాయ సమావేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లో కాస్ట్.. నో కాస్ట్ బోధన, అభ్యసన సామాగ్రి ఏ విధంగా తయారు చేయాలి తదితర విషయాలు సముదాయ సమావేశాల్లో ఒకరికొకరు చర్చించుకుని అవి పాఠశాలల్లో అమలు చేయాలన్నారు. అలాగే పట్టణంలోని షబ్బీర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల పఠన, అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు చైర్మన్ రవీంద్ర, ప్రధానోపాధ్యాయుడు ఇనాయిత్ కరీముల్లా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచారంపై గ్రామాల్లో వినూత్న ప్రచారం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి–బండగానిపల్లి ఘాట్రోడ్డు, శకునాలపల్లి, కొత్తపల్లి అటవీ ప్రాం తాల్లో పెద్దపులి సంచరిస్తోందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శనివారం బండగానిపల్లి పంచాయతీ పరిధిలో గ్రామాల్లో వినూత్న ప్రచారం చేపట్టారు. ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి చినబాబు పంచాయతీ పరిధిలోని లింగంనేనిపల్లి, బిజ్జంపల్లి, బండగానిపల్లి, కొత్తపల్లి, కృష్ణారెడ్డిపల్లి గ్రామాల్లో బ్యాటరీ మైక్ ద్వారా హరితరాయబారిచే ప్రచారం నిర్వహించారు. రాత్రి వేళల్లో బయట సంచరించరాదని, ఉదయగిరి–బండగానిపల్లి మాట్రోడ్డులో ఒంటరిగా ప్రయాణాలు సాగించవద్దని, అడవులు, పొలాల్లోకి ఒంటరిగా వెళ్లవద్దని ప్రచారం చేపట్టారు.

# బాలికలు చదువుకుంటే దేశం ప్రగతి పథంలో నడుస్తుంది

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** బాలికలు చదువుకుంటే కుటుంబం బాగు పడుతుంది, దేశం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రధానోపాధ్యాయురాలు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. అనంతసాగరం మండలం మంచాలపల్లి గ్రామంలోని జంగాల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ.. ఆడపిల్లలు పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, బతకనిద్దాం ప్రాముఖ్యతను గ్రామస్తులు వివరించినట్లు ఆమె అన్నారు. ప్రభుత్వ బడి, అమ్మ ఒడి, ప్రభుత్వ బడిలో చేర్పిస్తే వచ్చే లాభాలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ రామకృష్ణా రెడ్డి వర్ధంతి వేడుకలు




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి అధ్యక్షతన స్వర్గీయ సిహెచ్ రామకృష్ణా రెడ్డి 27 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. స్వర్గీయ రామకృష్ణారెడ్డి పార్టీకి చేసిన ఎనలేని కృషిని గుర్తుచేసుకుంటూ వారు ఇన్ని సంవత్సరాలుగా ఇంకా అందరి మనసుల్లో ఒకరుగా ఉన్నారని వారిని ఎప్పటికీ మరువ లేమని అలాగే నెల్లూరు నగరంలో వివిధ సెంటర్లలో ఈరోజు వర్ధంతి సందర్భంగా వీఆర్సీ దగ్గర్లో గల ముత్తుకూరు బస్టాండ్ సెంటర్, అరుణాచలం వీధి సెట్టిగుంట రోడ్డు, నవాబు పేట, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్, కొత్తూరు, వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో యర్రబోలు రాజేష్, ఎన్‌సీ పెంచలయ్య, మండ్ల ఈశ్వరయ్య, మిడతల రమేష్, కందికట్ల రాజేశ్వ రమ్మ, యకసిరి ఫణిరాజు, ఓబీసీ వెంకటేశ్వర్లు, మాదాల వెంకటేశ్వర్లు, లాల్ ఖాజా మస్తాన్, ప్రసన్నమ్మ, చిన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా, ఓబిసి, మైనారిటీ నాయకులు కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026లో భాగంగా జిల్లాలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో శనివారం వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక విఆర్‌సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ కూడలి వరకు ఈ వాకథాన్‌ను నిర్వహించి, రహదారి భద్రతా నిబంధనల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ హాజరై మాట్లాడుతూ.. ప్రజల భద్రతే ధ్యేయంగా వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో రూపొందించిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. రహదారి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు నివారించడంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ వినియోగించడం వంటి భద్రతా అలవాట్లను జీవన విధానంగా మార్చుకోవాలని సూచించారు. రహదారి ప్రమాదాల వల్ల ఒక్క వ్యక్తి మాత్రమే కాకుండా, మొత్తం కుటుంబాలే తీవ్రంగా నష్టపోతాయని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని




అన్నారు. రోడ్డు రవాణా శాఖ నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పని సరిగా పాటిస్తూ, క్రమశిక్షణ కలిగిన పౌరులుగా మెలగాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ వాకథాన్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెరిగి, ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వాకథాన్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, నెల్లూరు టౌన్ ఎఎస్పీ దీక్ష, డీటీసీ చందర్, ఆర్టీసీ డిఎం కరిమున్నీసా, రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పీ గిరిధర్ రావు, ఆర్‌టిఓ మదని, నెల్లూరు అపోలో యూనిట్ హెడ్ డాక్టర్ బిందు భార్గవ్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు, టౌన్, రూరల్ పోలీసులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎఎస్పీ దీక్ష



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు టౌన్ పరిధిలోని చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌ను ఏఎస్పీ దీక్ష ఐపిఎస్ సందర్శించి, స్టేషన్ పని తీరు, గదులు, ఆయా పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. అనంతరం చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏసీ మార్కెట్, మద్రాస్ బస్టాండ్, చాకలి వీధి, కలెక్టరేట్, విఆర్సి ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలు, వ్యాపారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏఎస్పి మీడియాతో మాట్లాడుతూ.. చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికలు తప్పిపోయారని,వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి వారు విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఉన్నారని సమాచారం రావడంతో రైల్వే పోలీసులతో సమన్వయం చేసి రెండు మూడు గంటల్లోనే సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యంగా జనసంద్రత ఎక్కువగా ఉండే మార్కెట్లు, లాడ్జిలపై ప్రత్యేక దృష్టి సారించి సాయంత్రం వేళల్లో లాడ్జిలలో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు. నగర శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తులపై కఠిన నిఘా కొనసాగిస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా నెల్లూరులోని శివారు ప్రాంతాలలో విస్తృతంగా కార్డన్ సర్చ్ ఆపరేషన్లు నిత్యం నిర్వహిస్తామని తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్ళు, ప్రదీప్ ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాల జియెట్యాగింగ్ చేపట్టి, పూర్తి సీసీటీవీ కవరేజ్ కలిగిన నగరంగా నెల్లూరును అభివృద్ధి చేయడమే లక్ష్యమని, నిబంధనలు సమయలు పాటించకుండా తిరిగి ఉన్న షాపులను మూసివేసి యజమానులకు చట్టపరమైన సూచనలు ఏఎస్పి చేశారు. నేరాల నియంత్రణ, ఓపెన్ డ్రింకింగ్ అరికట్టడం, విజిబుల్ పోలీసింగ్ బలోపేతం, మహిళ భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ ఫుట్ పెట్రోలింగ్ కార్యక్రమంలో చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగర పాలక సంస్థ ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, 117 నగర నియోజకవర్గ ఈఆర్ఓ వైఓ నందన్, 118 రూరల్ నియోజకవర్గం ఈఆర్ఓ అనూషల సారధ్యంలో ఓటరు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని విఆర్ కళాశాల కూడలి ప్రాంతంలో శనివారం నిర్వహించారు. ఓటరు చైతన్య అవగాహన ర్యాలీని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఈఆర్ఓలు జెండా ఊపి ప్రారంభించారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెట్టాలని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేయాలి అంటూ నినాదాలు ఇస్తూ రెండు నియోజకవర్గాల బూత్ లెవెల్ అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఈఆర్ఓలు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఓటు యొక్క ప్రాధాన్యతను గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని




ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటును రిజిస్టర్ చేయించుకుని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సచివాలయాల అదనపు కమిషనర్ హిమబిందు, టిపీఆర్ఓ వాసు బాబు, నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మంత్రి ఆనం పర్యటన నేడే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించనున్నారు. ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9.30గంటలకు స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం బైపాస్‌రోడ్డుప్రక్కన ఉన్న ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి నిర్మించిన శ్రీ సరస్వతిదేవి విగ్రహాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. 10గంటలకు 1కోటి80లక్షల రూపాయలతో నిర్మించనున్న క్రీడావికాస కేంద్ర పనులకు మంత్రి ఆనం భూమిపూజచేయనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు నెల్లూరుపాళెం సమీపంలో 1కోటి40లక్షలతో నిర్మించనున్న నగరవనం ప్రాంతాన్ని జిల్లా అటవీ,రెవిన్యూ అధికారులతో కలిసి ఆనం పరిశీలించనున్నారు. మధ్యాహ్నం 3గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బి అతిధిగృహంవద్ద ముఖ్యమంత్రి సహాయనిధుల ద్వారా 39లక్షల రూపాయల 67చెక్కులను మంత్రి లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. అనంతరం అక్కడే మున్సి పల్ అధికారులతో రామనారాయణరెడ్డి సమావేశమై అభివృద్ధిపనులు, మౌళికవసతులు, ప్రజాసమస్యలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకావాలని స్థానిక పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి కోరారు.

# ఉపాధ్యాయుడుకి జాతీయ స్థాయిలో గుర్తింపు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు చెందిన ఉపాధ్యాయుడు తాళ్లపాలెం సుబ్రహ్మణ్యం జాతీయ ఉత్తమ శిక్ష రత్న అవార్డుకు ఎంపిక అయ్యారు. జాతీయ నవచారి గతి విద్యా సమూహక్ భారత్ కార్యదర్శి సంజీవ్ కుమార్ సూర్యవంశి ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు మోడల్ జీ20, ఇన్నోవేషన్ డిజైన్ ఎంటర్‌ప్రన్యూర్షిప్ బూట్ క్యాంప్ నిర్వహణలో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థులకు ఆయన అందించిన కార్యక్రమాలే ఆయనకు ఈ అవార్డు రావడానికి కారణమైందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులలో ఉన్న గుణాత్మకతను గుర్తించి వారిలోని ప్రతిభ ను బయటకుతీసేందుకు కృషి చేసినట్లయితే విద్యార్థుల యొక్క భవిష్యత్తు బంగారమయం అవుతుందనీ పలువురు అభినందించారు వింజమూరు మండల గుండే మడగల ఉన్నత పాఠశాలలో పనిచేసేటప్పుడు ఆ పాఠశాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేశారు ప్రస్తుతం ఆయన సంగం ఉన్నత పాఠశాల నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు పనిచేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు, విద్యార్థుల అభివృద్ధికి దోహదపడేవారు ఈ సందర్భంగా ఆయనను మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందిచారు.

# ఆర్లపడియ అడవుల్లో కూంబింగ్




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి రేంజ్ పరిధిలోని ఆర్లపడియ అటవీ ప్రాంతంలో శనివారం అటవీ శాఖ అధికారులు బేస్ క్యాంప్, స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి కూంబింగ్ నిర్వహించారు. ఇటీవల ఆర్లపడియ అటవీ ప్రాంతం నుంచి ఎర్రచందనం దుంగలను తరలిస్తూ వాహనంతో సహా పట్టుబడిన విషయం విధితమే. అందులో భాగంగా రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా ఆదేశాల మేరకు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ వై.శ్రీరాములు, పారెస్టు బీట్ ఆఫీసర్ షేక్ నాయబ్ రసూల్ బేసాక్యాంపు, స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి బీట్ పరిధిలోని లొద్ది లోయ, దొనబావి, తువ్వాపెంట, ముసలయ్య పెంట, ఎర్రపెంట, పేట్లు, దుర్గమ్మ గుండాలు, శివలింగాల గుడి, లొక్కి ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.